www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

## డోన్ అసెంబ్లీలో ఘనంగా జరిగిన మన ఊరు - మన జెండా కార్యక్రమం





**- కొట్టె మల్లికార్జున డోన్ అసెంబ్లీ బిజెపి యువ నాయకులు**

**డోన్,ఏప్రిల్06.అక్షర టైమ్స్:-** బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరిగి 4నేటికి 46 సంవత్సరాలు పూర్తి అయి 47 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా మరియు అన్ని రాష్ట్రాల్లో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి జెండా ఆవిష్కరిస్తున్నారు. ఏపీ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ,నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు సూచనలతో “మన ఊరు – మన జెండా” కార్యక్రమంలో భాగంగా “డోన్ అసెంబ్లీ డోన్ పట్టణంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు సందు వెంకట రమణ నేతృత్వంలో, బిజెపి యువ మోర్చ నాయకులు కొట్టె మల్లికార్జున ఆధ్వర్యంలో డోన్ పట్టణంలోని అక్షర స్కూల్ సర్కిల్ నందు బీజేపీ యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్, ఉపాధ్యక్షులు సందు అరుణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్, ఐటీ కన్వీనర్ వీరేశ్,బిజెపి సీనియర్ నాయకులు సుబ్రమణ్యం, డోన్ రూరల్ మండల మండల అధ్యక్షులు రవికుమార్, భరణి రమేష్ తో కలిసి బిజెపి జెండా ఆవిష్కరించడం జరిగింది. బీజేపీ యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో డోన్ అసెంబ్లీ లో సీనియర్ బిజెపి నాయకులు, యువ మోర్చ నాయకులు, కార్యకర్తలు అభిమానులు సహకారంతో డోన్ అసెంబ్లీ లో బిజెపి బలోపేతం కోసం కృషి చేస్తామని కొట్టె మల్లికార్జున పేర్కొనడం జరిగింది.

## కిండర్ గార్డెన్ స్నాతకోత్సవ వేడుకలు





**నంద్యాల,ఏప్రిల్06.అక్షర టైమ్స్:-** నంద్యాల పట్టణం సంజీవనగర్ శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ పాఠశాల ‘కిండర్ గార్డెన్ స్నాతకోత్సవ’ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలను శ్రీ సంకల్ప్ మరియు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్, కరస్పాండెంట్ రమ్యారెడ్డి ప్రిన్సిపాల్ , జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ వేడుకలలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమదైన శైలిలో ప్రదర్శనలిచ్చారు.ఈ సందర్భంగా శ్రీ సంకల్ప్ మరియు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత శ్రీ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ప్రీస్కూల్ అనేది అత్యంత కీలకమైన అభ్యాస దశ అని,పాఠశాల ప్రైమరీ స్థాయిలో నిర్వహించే ఈ స్నాతకోత్సవ వేడుకలు ఎదిగే విద్యార్థుల జీవితాలలో చిరస్థాయిగా ఉంటాయన్నారు.ఈ వేడుక ప్రీ ప్రైమరీ మరియు ప్రైమరీ విద్యార్థులకు తమ విద్యాభ్యాస సమయంలో ఒక మైలురాయి వంటిదని,ఇది వారిలో ఉత్సాహాన్ని అందించడమే గాక,ఆత్మవిశ్వాసాన్ని తదుపరి తరగతులకు వెళ్లాలనే ఆసక్తిని పెంచుతాయన్నారు చిన్నతనంలోనే తమ లక్ష్యాన్ని సాధించామన్న భావన పిల్లల్లో కలుగుతుందన్నారు. సర్టిఫికెట్లు మరియు ఫోటోలతో కూడిన సన్నివేశాలు పిల్లల మధుర జ్ఞాపకాలుగా మిగిలిపోతాయన్నారు.అలాగే తల్లిదండ్రుల్లో కూడా తమ పిల్లలను ఆ దుస్తులలో చూడటం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని,తమ పిల్లల ఎదుగుదల తీరును చూసి మురిసిపోయే సందర్భమని వివరించారు విద్యార్థులు వేదిక మీద నిలబడడం వలన వారిలో భయాందోళనలు తొలగిపోతాయని, ఆటపాటలతో సాగిపోయే వారి జీవితంలో ఒక ఉత్తేజకరమైన గుర్తింపుగా మిగిలిపోయే సన్నివేశాలు ఈ స్నాతకోత్సవ వేడుకలు అని వివరించారు. ఇందులో భాగంగా స్నాతకోత్సవ దుస్తులలో ఉన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు విచిత్ర వేషధారణలతో అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. విద్యార్థుల ప్రదర్శనలు విచ్చేసిన ప్రేక్షకులను అబ్బురపరిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## నంద్యాల మార్కెట్ యార్డ్‌లో ఉచిత మంచినీటి పంపిణీని కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల,ఏప్రిల్06.అక్షర టైమ్స్:-** నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి పంపిణీ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈరోజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.మంత్రి ఫరూక్ రిబ్బన్ కట్ చేసి ఈ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ, ఎండల తీవ్రత దృష్ట్యా మార్కెట్ యార్డ్‌కు వచ్చే రైతులు, కూలీలు మరియు సామాన్య ప్రజల దాహార్తిని తీర్చడానికి ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన చైర్మన్ గుంటుపల్లి హరిబాబును ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## ఎద్దుల బండ లాగుడు పోటీలను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తాటికొండ బుగ్గరాముడు





**నంద్యాల,ఏప్రిల్06.అక్షర టైమ్స్:-** బండిఆత్మకూరు మండలం కడమల కాల్వ గ్రామం నందు ఈస్టర్ పండుగ సందర్భంగా నిర్వహించిన ఎద్దులు బండ లాగుడు పోటీలను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు,నంద్యాల 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు,యువ న్యాయవాది తాతిరెడ్డి మనీష్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ ఎద్దుల జట్టు యజమానులకు అభినందనలు తెలియచేస్తూ రిబ్బన్ కట్ చేసి ఈ పోటీలను ప్రారంభించడం జరిగింది అని ఆయన అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి ఆయనను సగౌరవంగా ఆహ్వానించినదుకు కడమల కాల్వ గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టానికులు భూపాల్, ఎద్దుల సుబ్బరాయుడు,పబ్బతి రాజేష్,పబ్బతి మోహన్,కొప్పుల భాస్కర్,పబ్బతి రంగస్వామి,వెంకటయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టిన వ్యవసాయ కార్మిక సంఘం





**ఆదోని,ఏప్రిల్06.అక్షర టైమ్స్:-** ఆదోని మండలంలో ఉపాధి హామీ కూలీలకు తక్షణమే పనులు కల్పించాలని, ముఖ హాజరు రద్దు చేయాలని, అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు, పెన్షన్లు మంజూరు చేయాలని, అర్హత కలిగిన వాళ్ళందరికీ ఇల్లు మంజూరు చేసి పెండింగ్ లో ఉన్న వారికి ఇంటి బిల్లులు ఇవ్వాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక, గ్రామీణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడమైనది.అనంతరం ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే లింగన్న మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి విబి గ్రాంజీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిందని దీనివల్ల కూలీలకు పనులు దొరకడం లేదని విమర్శించారు. గతంలో వందలాది రకాల పనులను గుర్తిస్తే ప్రస్తుతం కేవలం 20 రకాల పనులకు మాత్రమే అవకాశం ఉందని దీనివల్ల అందరికీ పనులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అందుకే అందరికీ పని కల్పించలేని విబి గ్రాంజీ పథకాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి అందరికి పనులు కల్పించాలని డిమాండచేయడమైనది. అర్హత కలిగిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని కానీ ప్రభుత్వం మాత్రం కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఇళ్ళనిర్మాణం కోసం వందలాదిమంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ, కేవలం గ్రామానికి 10 ఇళ్ళకు మించి మంజూరు చేయడం లో ప్రభుత్వం విఫలమైందని తెలియజేశారు. . గతంలో ఇల్లు నిర్మించుకున్న వారికి వివిధ స్థాయిలో బిల్లులు బకాయిలు ఉన్నాయని వాటిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో నాగరాజు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి అయ్యప్ప వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గోవిందు, లక్ష్మన్న, కర్ణ, కమల్నాథ్, తిమ్మప్ప, చిన్న బుడ్డి వెంకటేష్, హనుమంత్ రెడ్డి, తిక్కప్ప,పరమేష్, వివిధ గ్రామాల వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు బిజీవేముల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బిజెపి ఆవిర్భవ దినోత్సవం వేడుకలు



**కాశినాయన,ఏప్రిల్06.అక్షర టైమ్స్:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ నాయకత్వంలో జిల్లా అధ్యక్షులు జంగటి వెంకటసుబ్బారెడ్డి సూచనలు మేరకు బిజెపి కాశినాయన మండల అధ్యక్షుడు బిజీవేముల నారాయణరెడ్డి,భారతీయ జనతా యువ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి అధ్యక్షతన భారతీయ జనత పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాశినాయన మండలంలోని అన్ని బూతులలో మన ఊరు మన జెండా కార్యక్రమం లో భాగంగా ఘనంగా ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బిజీవేముల నారాయణ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6 ముంబాయి మహానగరంలో భారత రత్న దివంగత భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ అధ్యక్షులుగా ప్రారంభమైన పార్టీ నాలుగున్నర దశాబ్దాల కాలంలో 18 కోట్ల సభ్యత్వాలు కలిగి ప్రపంచంలో అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందని కేంద్రంలో 5 సార్లు అధికార పీఠాన్ని అధిరోహించిందని మిత్ర పక్షాలతో కలసి దేశంలో 20 కి పైగా రాష్ట్రాలలో అధికార పగ్గాలు చేపట్టి ప్రజలకు సేవ చేస్తోందని తెలిపారు ప్రపంచ దేశాలలో ప్రస్తుతం 4 అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనదేశం నిలిచిందని రాబోవు 2047 వంద సంవత్సరాల స్వతంత్ర భారతంలో మన దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుండేల వికసిత భారత లక్ష్యంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ పని చేస్తున్నారని వారికి అండగా ఉండి వారి తెచ్చిన సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి చేరేలా ప్రతి కార్యకర్త పని చేయాలని తెలిపారు . జెండా ఆవిష్కరణ అనంతరం కేకులు కట్ చేసి స్థానిక ప్రజలతో కలిసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ అవినీతి రహిత పాలన, కులమత విద్వేషాలు లేని సమాజం, అభివృద్ధి లక్ష్యంగా బీజేపీ అడుగులు వేస్తోందని, పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ మండలంలో వివిధ ప్రదేశాల్లో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి దిగ్విజయంగా విజయవంతం చేసినందుకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు బసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, ఓబిసి మోర్చ మండల అధ్యక్షుడు తోడేటి మునీంద్ర,బుసిరెడ్డి విష్ణు వర్ధన్ రెడ్డి, పోలేరు,రామయ్య, రామాంజనేయులు, ఓబులమ్మ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మయ్య స్వామి దేవాలయం అభివృద్ధి రూ.90,000 వేల రూపాయలు విరాళం ఇచ్చిన ఉమపతి నాయుడు

**- శ్రీ వీర బ్రహ్మయ్య స్వామి దేవాలయమును దర్శించుకున్న ఉమాపతి నాయుడు**





**ఆదోని,ఏప్రిల్06.అక్షర టైమ్స్:-** ఆదోని మండలం విరుపాపురం గ్రామం లో ప్రసిద్ధిగాంచిన శ్రీవీర బ్రహ్మయ్య స్వామి గుడి నిర్మాణం జరుగుతున్న తరుణంలో ఆలయ అభివృద్ధికి కొరకు విరపపురం గ్రామ ప్రజలు టిడిపి నాయకులు ఉమాపతి నాయుడు ను కలవడమైనది. ఈ విషయాన్ని స్పందించి శ్రీ వీర బ్రహ్మయ్య దేవాలయం నిర్మాణ అభివృద్ధికి రూ.90,000వేల రూపాయలు విలువైన గ్రానైట్ బండలను విరాళగ అందజేశారు.శ్రీ వీర బ్రహ్మయ్య దేవాలయం ధ్వజస్తంభం ప్రతిష్టానలొఉమాపతి నాయుడు పాల్గొని.శ్రీ వీర బ్రహ్మయ్య స్వామిదేవాలయం ను భక్తి భావంతో దర్శించి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని సంకల్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రంగస్వామి నాయుడు, కృష్ణారెడ్డి, రంగన్న, వీరేష్, కృష్ణ, సోమనాథ్ గ్రామ టిడిపి నాయకులు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డీసి గోవింద రెడ్డి



**పోరుమామిళ్ల,ఏప్రిల్06.అక్షర టైమ్స్:-** మండలంలోని రాజసాహెబ్ పేట గ్రామంలో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది.తరువాత స్థానిక నాయకులు ఎమ్మెల్సీ కి శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి అనుగ్రహం గ్రామస్తులపై కలకాలం నిలిచి, అందరికీ సుఖ సంతోషాలు, ఐశ్వర్యం కలగాలని ఎమ్మెల్సీ డీసి గోవింద రెడ్డి ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మరియు మండల పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు రాళ్లపల్లి నరసింహులు, గాజులపల్లె రవిచంద్ర రెడ్డి, గాజులపల్లి ఈశ్వర్ రెడ్డి, అంబవరం శ్రీనివాసులరెడ్డి, గాజులపల్లి బాలిరెడ్డి, పాలకొలను శివారెడ్డి, చిన్న యరసాల ఉప సర్పంచ్ గాజులపల్లి లక్ష్మిరెడ్డి, అంబవరం సుబ్బారెడ్డి, కల్లూరి రామిరెడ్డి, షేక్ మస్తాన్, కొండా నారాయణ రెడ్డి, మాల్యాద్రి,బోయిళ్ళ ఓబుల్ రెడ్డి హరిచంద్ర రెడ్డి, దాదాం తిరిపాలు, పి. పుల్లారెడ్డి, గాజులపల్లి రామిరెడ్డి,మానం ఆంజనేయులు,కె సూర్య నారాయణ రెడ్డి, బాయికట్ట నాగేష్, హుస్సేన్, ఇమామ్ ఖాసీం, గ్రామ పెద్దలు మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## బద్వేల్ లో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బద్వేల్,ఏప్రిల్06.అక్షర టైమ్స్:-** భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బద్వేల్ పట్టణంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప జిల్లా బిజెపి అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ఆవిర్భావం నుంచి దేశ అభివృద్ధి దిశగా అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని పేర్కొన్నారు.మూడుసార్లు కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసి, పారదర్శక పాలన అందిస్తున్న బీజేపీపై ప్రజలకు విశ్వాసం మరింత పెరిగిందన్నారు. పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కె.వి లక్ష్మీనారాయణ రెడ్డి, బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ కొలిశెట్టి పవన్ కుమార్, బిజెపి జిల్లా సెక్రటరీ రమణయ్య, కిసాన్ మోర్చా జిల్లా ప్రెసిడెంట్ అశోక్ కుమార్ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, బిజెపి జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు, నాయకులు బీరం సుబ్బారెడ్డి, రేనాటి రామయ్య ఎన్.వి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిపార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే పార్థసారథి





**ఆదోని,ఏప్రిల్06.అక్షర టైమ్స్:-** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదోని పట్టణం స్థానిక గణేష్ సర్కిల్ నందు ఏర్పాటుచేసిన పార్టీ జండా ను ఎగరవేసి పార్టీ నేతల చిత్రపటాలకు పూలమాలతో నివాళులర్పించిన ఎమ్మెల్యే పార్థసారథి. అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవం శుభసందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ. బిజెపి దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలియజేశారు. పార్టీ సిద్ధాంతాలు ప్రతి ఇంటికి చేరాలని, కార్యకర్తలకు ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలన్నారు. దేశంలోనే 11 కోట్ల మంది సభ్యత్వం కలిగిన అతిపెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలియజేశారు. ఆదోని మునిసిపల్ ఎన్నికల్లో మొట్టమొదటిసారిగా గెలిచిన కౌన్సిలర్ గణేష్ సర్కిల్ నుంచే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ సర్కిల్ కాలనీ ఇన్చార్జి అజయ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు గోవిందరాజులు, అసెంబ్లీ కన్వీనర్ నాగరాజ్ గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయ్ కృష్ణ, బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర కుమార్, బోయ మహాదేవ్, మధుసూదన్ శర్మ, మాజీ కౌన్సిలర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్టన్నింగ్ లుక్స్‌తో కిర్రాక్ ఫీచర్స్‌తో నయా బైక్స్.. ఫీచర్స్ తెలిస్తే మైండ్ బ్లాంక్







భారతదేశంలో యువత బైక్ రైడింగ్‌ను అమితంగా ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా గ్రామాలకు తగ్గతున్న ప్రజారవాణా సౌకర్యాల నేపథ్యంలో ప్రతి ఇంటికి ఓ బైక్ ఉండడం పరిపాటిగా మారింది. అలాగే ఈ బైక్స్ మైలేజ్‌తో పాటు సూపర్ లుక్స్‌తో ఉండాలని కొనుగోలుదారులు కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో 125 సీసీ వెర్షన్‌లో భారత్‌లో అందుబాటులో ఉన్న టాప్ బైక్స్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. హీరో ఎక్స్‌ట్రీమ్ 125 ఆర్ అధునాతన ట్యాంక్ ఎక్స్‌టెన్షన్లతో ఉంటుంది. ముఖ్యంగా స్టైలిష్ ఎల్ఈడీ లైటింగ్ యువతను అమితంగా ఆకర్షిస్తుంది. ఫుల్ ఎల్ఈడీ లైటింగ్ 124.7 సీసీ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత. ఈ బైక్ 11.4 హెచ్‌పీ, 10.5 ఎన్ఎం టార్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ధర రూ. 96,425 (ఎక్స్-షోరూమ్)గా ఉంది. హీరో ఎక్స్‌ట్రీమ్ 125 ఆర్ అధునాతన ట్యాంక్ ఎక్స్‌టెన్షన్లతో ఉంటుంది. ముఖ్యంగా స్టైలిష్ ఎల్ఈడీ లైటింగ్ యువతను అమితంగా ఆకర్షిస్తుంది. ఫుల్ ఎల్ఈడీ లైటింగ్ 124.7 సీసీ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత. ఈ బైక్ 11.4 హెచ్‌పీ, 10.5 ఎన్ఎం టార్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ధర రూ. 96,425 (ఎక్స్-షోరూమ్)గా ఉంది.

1 / 5

హెరీండా ఎస్‌పీ-125 బైక్ స్పోర్టీ డిజైన్, చక్కని గ్రాఫిక్స్, క్రిస్పీ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్‌తో ఆకట్టుకుంటుంది. ఈ బైక్ 10.9 పీఎస్, 10.9 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేసే 123.94 సీసీ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత. అలానే ఈ బైక్ ధర రూ. 92,678 (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది. హెరీండా ఎస్‌పీ-125 బైక్ స్పోర్టీ డిజైన్, చక్కని గ్రాఫిక్స్, క్రిస్పీ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్‌తో ఆకట్టుకుంటుంది. ఈ బైక్ 10.9 పీఎస్, 10.9 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేసే 123.94 సీసీ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత. అలానే ఈ బైక్ ధర రూ. 92,678 (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది.

2 / 5

బజాజ్ పల్సర్ ఎన్ఎస్-125 బైక్ కాలేజీకి వెళ్లే విద్యార్థులకు అనువుగా ఉండేలా డిజైన్ చేశారు. రేసింగ్ లుక్‌తో పెరిమీటర్ ఫ్రేమ్, అగ్రెసివ్ బాడీవర్క్ ఆకట్టుకుంటాయి. 124.45 సీసీ ఇంజిన్‌తో వచ్చే ఈ బైక్ 11.99 పీఎస్, 11 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ధర రూ. 99,994 (ఎక్స్-షోరూమ్) ధర నుంచి అందుబాటులో ఉంటుంది. బజాజ్ పల్సర్ ఎన్ఎస్-125 బైక్ కాలేజీకి వెళ్లే విద్యార్థులకు అనువుగా ఉండేలా డిజైన్ చేశారు. రేసింగ్ లుక్‌తో పెరిమీటర్ ఫ్రేమ్, అగ్రెసివ్ బాడీవర్క్ ఆకట్టుకుంటాయి. 124.45 సీసీ ఇంజిన్‌తో వచ్చే ఈ బైక్ 11.99 పీఎస్, 11 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ధర రూ. 99,994 (ఎక్స్-షోరూమ్) ధర నుంచి అందుబాటులో ఉంటుంది.

3 / 5

బజాజ్ పల్సర్ ఎన్-125 సూపర్ స్టైలిష్ లుక్‌తో వస్తుంది. ఎల్ఈడీ డీఆర్ఎల్‌లు, ఎడ్జీ ఇంధన ట్యాంక్ వంటివి బైక్ లుక్‌ను ప్రీమియంగా చేస్తుంది. ఈ బైక్ 11.8 హెచ్‌పీ, 11 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేసే 124.58 సీసీ ఎయిర్ కూల్డ్ ఇంజిన్పై నడుస్తుంది. ఈ బైక్ ధర దాదాపు రూ. 93,158 (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో అందుబాటులో ఉంటుంది. బజాజ్ పల్సర్ ఎన్-125 సూపర్ స్టైలిష్ లుక్‌తో వస్తుంది. ఎల్ఈడీ డీఆర్ఎల్‌లు, ఎడ్జీ ఇంధన ట్యాంక్ వంటివి బైక్ లుక్‌ను ప్రీమియంగా చేస్తుంది. ఈ బైక్ 11.8 హెచ్‌పీ, 11 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేసే 124.58 సీసీ ఎయిర్ కూల్డ్ ఇంజిన్పై నడుస్తుంది. ఈ బైక్ ధర దాదాపు రూ. 93,158 (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో అందుబాటులో ఉంటుంది.

4 / 5

టీవీఎస్ రైడర్ 125 కమ్యూటర్ బైక్ గ్రామీణ ప్రాంత ప్రజలను ఆకర్షిస్తుంది. ఫంకీ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్, షార్ప్ బాడీ లైన్స్, డిజిటల్ డిస్ప్లే, సీటు కింద స్టోరేజీ ఫెసిలిటీలు అందుబాటులో ఉన్నాయి. 124.8 సీసీ ఇంజిన్ ద్వారా వచ్చే ఈ బైక్ 11.22 హెచ్‌పీ, 11.75 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అందువల్ల రోజువారీ రైడ్లకు అనుగుణంగా ఉంటుంది. ఈ బైక్ ధర రూ. 87,010 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. టీవీఎస్ రైడర్ 125 కమ్యూటర్ బైక్ గ్రామీణ ప్రాంత ప్రజలను ఆకర్షిస్తుంది. ఫంకీ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్, షార్ప్ బాడీ లైన్స్, డిజిటల్ డిస్ప్లే, సీటు కింద స్టోరేజీ ఫెసిలిటీలు అందుబాటులో ఉన్నాయి. 124.8 సీసీ ఇంజిన్ ద్వారా వచ్చే ఈ బైక్ 11.22 హెచ్‌పీ, 11.75 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అందువల్ల రోజువారీ రైడ్లకు అనుగుణంగా ఉంటుంది. ఈ బైక్ ధర రూ. 87,010 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది.

## అమెరికా వస్తువులపై జీరో టారిఫ్‌కు ఇండియా ఒప్పుకుంది డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన



అమెరికాతో కొత్త వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునే ప్రయత్నాల్లో భాగంగా అమెరికా వస్తువులపై సుంకాలను సున్నాకి తగ్గించడానికి భారతదేశం ముందుకొచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అయితే, దీనిపై భారత ప్రభుత్వం ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. ట్రంప్ తన మిడ్ఈస్ట్ పర్యటనలో ఖతార్‌లోని దోహాలో జరిగిన వ్యాపార రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. మొదట ఆపిల్ తన ఐఫోన్ కోసం తయారీ ప్లాంట్లను ఎక్కడ నిర్మించాలనే ప్రణాళికలను చర్చించారు. కాగా కొన్ని వారాల క్రితం అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇండియా నుండి దిగుమతి చేసుకునే అన్ని వస్తువులపై 26 శాతం పరస్పర సుంకాన్ని ప్రకటించారు. ఉక్కు, అల్యూమినియంపై అమెరికా సుంకాలకు ప్రతిస్పందనగా కొన్ని అమెరికన్ ఉత్పత్తులపై ప్రతీకార దిగుమతి సుంకాన్ని విధించాలని భారత ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఈ చర్య రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం జరుగుతున్న చర్చలపై నీలినీడలు పడే అవకాశం ఉందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ భావిస్తోంది. ఈ విషయంపై అమెరికా భారత్‌తో సంప్రదింపులు జరిపినా లేదా సుంకాలను ఉపసంహరించుకున్నా ఒక తీర్మానం రావచ్చని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ తెలిపింది. లేకపోతే, ఇండియా ప్రతీకార దిగుమతి సుంకాలు జూన్ ప్రారంభంలో అమల్లోకి రావచ్చు. ఇది అమెరికా ఎగుమతిదారులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నిర్ణయం వాణిజ్య ఘర్షణలను మరింత తీవ్రతరం చేస్తుంది. ఉక్కు, అల్యూమినియం వాటి ఉత్పన్న ఉత్పత్తులపై అమెరికా విధించే భద్రతా సుంకాలను లక్ష్యంగా చేసుకుని ఒక ముఖ్యమైన చర్యలో అమెరికాకు మంజూరు చేసిన వాణిజ్య రాయితీలను నిలిపివేయాలనే ఉద్దేశ్యాన్ని భారత ప్రభుత్వం అధికారికంగా ప్రపంచ వాణిజ్య సంస్థ తెలియజేసింది. ప్రతిపాదిత రాయితీల సస్పెన్షన్ ఎంపిక చేసిన %ఖూ% ఉత్పత్తులపై సుంకాలను పెంచే రూపంలో ఉండవచ్చు. ఇండియా ఇంకా ఆ వస్తువుల జాబితా వెల్లడించనప్పటికీ, 2019లో ఇదే విధమైన చర్యలో బాదం, యాపిల్స్ నుండి రసాయనాల వరకు 28 ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలను విధించింది.

## జియో నుంచి రెండు అద్భుతమైన ప్లాన్స్.. ఏడాది వ్యాలిడిటీ.. నెలకు కేవలం రూ.155




ఈ ప్లాన్ ఒక సంవత్సరం అంటే పూర్తి 365 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఇది అపరిమిత వాయిస్ కాలింగ్, 3600 ఉచిత కూడా అందిస్తుంది. ఈ ప్లాన్‌లో కూడా వినియోగదారులకు జియో సినిమా, జియో టీవీ ఉచిత సౌకర్యం లభిస్తుంది. పదే పదే.. జియో తన కస్టమర్ల కోసం రెండు కొత్త ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌లను ప్రారంభించింది. ఈ ప్లాన్లు డేటా అవసరం లేకుండా కాల్స్, మాత్రమే ఉపయోగించే వ్యక్తుల కోసం రూపొందించింది. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఈ ప్లాన్లు ప్రారంభించింది. దీనిలో అన్ని టెలికాం కంపెనీలు చౌక కాల్స్, లతో రీఛార్జ్‌లను అందించాలని కోరాయి.

**మొదటి ప్లాన్: రూ. 458:**

ఈ ప్లాన్‌లో కస్టమర్లకు 84 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. ఇందులో అపరిమిత వాయిస్ కాలింగ్, 1000 ఉచిత ఉన్నాయి. దీనితో పాటు, వినియోగదారులు వంటి వీడియో యాప్‌లకు ఉచిత యాక్సెస్‌ను కూడా పొందుతారు. డేటా అవసరం లేకుండా కాల్స్ చేయడం, పంపడం మాత్రమే ఇష్టపడే వారికి ఈ ప్లాన్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీనితో పాటు, ఈ ప్లాన్ భారతదేశంలోని ఏ నెట్‌వర్క్‌లోనైనా ఉచిత జాతీయ రోమింగ్ సౌకర్యాన్ని కూడా కలిగి ఉంది. ఈ ప్లాన్ ఖర్చు రోజుకు 5 రూపాయలు.

## మార్కెట్ యార్డ్ చేర్మేన్ ఆద్వర్యంలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పోరుమామిళ్ల,ఏప్రిల్06.అక్షర టైమ్స్:-** భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోరుమామిళ్ల మండలం అంబెడ్కర్ సర్కిల్ లో బీజేపీ జెండా ఎగురవేసి , భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న పాలనా , దేశ ప్రజల కోసం చేస్తున్న అభిరుద్ధి ,దేశం గర్వపడేలా అభిరుద్ధి చేస్తున్నారని కొనియాడటం జరిగింది . బద్వేల్ తాలూకా లో పెద్ద ఎత్తున అభిరుద్ధి , జాతీయ రహదారుల నిర్మాణం కోసం కేంద్రం సహాయ పడింది అని చెప్పడం జరిగింది . పార్టీ కార్యకర్తలు అందరు పార్టీ ఎదుగుదల కోసం శక్తిమేర పని చేయాలన్నారు . ఇందులో బీజేపీ సీనియర్ నాయకులూ పండరి , రమణాచారి , బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ , పోరుమామిళ్ల బీజేపీ అధ్యక్షుడు నాగేంద్ర , ప్రధాన కార్యదర్శి దుల్ల శ్రీనివాసులు రెడ్డి , ఉండేలా శ్రీనివాసులు రెడ్డి , ఫణి రావు శర్మ , రవీంద్ర రెడ్డి ,కాశం గురయ్యా ,సాయి కుమార్ ,భరత్ , తమ్మిశెట్టి రమణ , బ్రహ్మయ్య , పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు , కార్యకర్తలు పాల్గొన్నారు .

## చిన్నంపల్లి గ్రామ సచివాలయంలో అధికారులతో రాష్ట్ర టీడీపీ యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి భేటీ




**ఓబుళవారిపల్లి,ఏప్రిల్06.అక్షర టైమ్స్:-** ఓబులువారిపల్లి మండలం చిన్నంపల్లి గ్రామ సచివాలయంలో స్పెసల్ అధికారులతో రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు,రాష్ట్ర టీడీపీ యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి బేటి అయ్యారు ఈసందర్భంగా ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అందరి సహకారం అవసరమని ,ప్రజల పట్ల సానుకూలంగా స్పందించినప్పుడే అధికారులు పనులు త్వరితగతినపూర్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎన్డిఎ కూటమి నేతలు పాల్గొన్నారు.

# రైతు కు ఇచ్చే సబ్సిడీలు, మహిళా రుణాలపై ఆరా


**మార్కెట్ యార్డ్ షాపులను వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలి**

**- టెక్కె ప్రాంతంలో మంత్రి ఫరూక్ ఆకస్మిక తనిఖీ**




**నంద్యాల,ఏప్రిల్06.అక్షర టైమ్స్:-** నంద్యాల పట్టణంలోని టెక్కె ప్రాంతంలో ఉన్న వివిధ సహకార సంస్థలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన శిల్పా సూపర్ మార్కెట్, శిల్పా మహిళా సహకార్, శిల్పా రైతు సమాఖ్య మరియు నంది రైతు సమాఖ్యలను నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్వయంగా తనిఖీ చేశారు. మంత్రి ఫరూక్ షాపులన్నింటినీ కలియతిరుగుతూ, రైతులకు అందిస్తున్న సబ్సిడీలు, మహిళలకు మంజూరు చేస్తున్న రుణాలు మరియు సామాన్య ప్రజలకు నిత్యవసర సరుకులపై ఇస్తున్న డిస్కౌంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఈ షాపుల లీజు గడువు ముగిసినందున, వాటిని నిర్వహిస్తున్న వారు వెంటనే మార్కెట్ యార్డ్‌కు షాపులను అప్పగించాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు. "ప్రస్తుతం ఒక్కో షాపుకు కేవలం రూ. 2,700 మాత్రమే అద్దె చెల్లిస్తున్నారు, ఇది వాస్తవ మార్కెట్ ధర కంటే చాలా తక్కువ. ఇదే ప్రాంతంలో ఎదురుగా ఉన్న షాపుల అద్దె రూ. 15,000 నుండి రూ. 20,000 వరకు ఉందని . ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా ఉండేందుకు వీటిని వెంటనే హ్యాండోవర్ చేయాలి" అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మార్కెట్ యార్డ్ ఆస్తులను సక్రమంగా వినియోగించుకోవాలని, లీజుదారులు సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ సూచించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులు ప్రజల ప్రయోజనాల కోసం ఉపయోగపడాలని . టెక్కె ప్రాంతంలోని ఈ షాపుల లీజు గడువు ఎప్పుడో ముగిసిపోయిందని . ప్రస్తుతం ఇక్కడ ఒక్కో షాపుకు కేవలం ?2,700 మాత్రమే అద్దె చెల్లిస్తుండటం గమనార్హం అన్నారు. సరిగ్గా వీటికి ఎదురుగా ఉన్న ప్రైవేటు షాపుల బాడుగలు రూ.15,000 నుండి రూ.20,000 వరకు పలుకుతున్నాయిని . ఇలాంటి పరిస్థితుల్లో అతి తక్కువ అద్దెకు ప్రభుత్వ షాపులను కొనసాగించడం వల్ల మార్కెట్ యార్డ్ ఆదాయానికి భారీగా గండి పడుతోందని తెలిపారు . కాబట్టి, లీజుదారులు వెంటనే స్పందించి ఈ షాపులను మార్కెట్ యార్డ్ అధికారులకు హ్యాండోవర్ చేయాలని. అదేవిధంగా, రైతులకు ఇచ్చే సబ్సిడీలు, మహిళలకు అందే రుణాలు మరియు ప్రజలకు నిత్యవసర వస్తువులపై ఇచ్చే రాయితీలు క్షేత్రస్థాయిలో అర్హులకు సక్రమంగా అందుతున్నాయో లేదో అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగ ప్రసాద్, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు

# ఎండలతో కార్లకు తీవ్ర నష్టం.. ఈ చిట్కాలు పాటిస్తే ఉపశమనం..



వేసవి నేపథ్యంలో ఎండలు విపరీతంగా పెరిగిపోయాయి. ఉదయం 8 గంటలు దాటితే చాలు సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఒక మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ రోడ్లపై జన సంచారం కనిపించడం లేదు. అత్యవసర పనులైతే తప్ప మామూలుగా ఎవ్వరూ బయటకు రావడం లేదు. ఎండ వేడిమి నుంచి రక్షించుకోవడానికి ప్రజలు అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే ఎండ వల్ల మనుషులకే కాదు కార్లకు కూడా అనేక నష్టాలు కలుగుతాయి. వాటిని కూడా చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. ఈ నేపథ్యంలో ఎండ నుంచి కార్లను రక్షించుకునే చిట్కాలను ఇప్పుడు తెలుసుకుందాం. దేశంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ప్రస్తుతం 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇలాంటి సమయంలో కార్లను కూడా చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. ఎండలో డ్రైవింగ్ చేయడం వల్ల మీకు అసౌకర్యం కలగడంతో పాటు కారుకూ నష్టం వాటిల్లుతుంది. ముఖ్యంగా విండ్ షీల్డ్ పగుళ్లు తీస్తుంది. పెయింట్ వాడిపోయే ప్రమాదం ఉంది. అధిక వేడి కారణంగా టైర్లు హీటెక్కిపోతాయి. ఇలాంటి సమయంలో ఈ కింద తెలిసిన విధంగా కార్లను సంరక్షించుకోవాలి. ఎండా కాలంలో కారును వాడకుండా ఇంటిలోనే ఉంచడం కుదరదు. మన అవసరాలకు అనుగుణంగా దాన్ని ఉపయోగించుకోవాలి. కాబట్టి సాధ్యమైనంత వరకూ కారును నీడ కింద పార్కు చేయాలి. ఎందుకంటే సుమారు 30 నిమిషాల పాటు కారు ఎండలో ఉంటే లోపలి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతాయి. ప్రయాణం సమయంలో ఒక అరగంట పాటు చెట్ల కింద ఆపడం వల్ల మీతో పాటు కారుకు మంచి జరుగుతుంది. క్యాబిన్ చల్లబడడమే కాకుండా పెయింట్, డాష్ బోర్డు లో పగుళ్లు రాకుండా ఉంటాయి. పార్కింగ్ చేసే ప్రదేశాల్లో నీడ లేనప్పుడు సన్ షేడ్ లు, విండో నైజర్లను ఉపయోగించుకోవాలి. ఇవి సూర్యరశ్మిని నిరోధించి, కారు లోపలి భాగాన్ని చల్లగా ఉంచుతాయి. ముందు వెనుక ఉన్న కిటికీలపై వీటిని ఉంచడం మంచిది. అదే సమయంలో స్టీరింగ్ వీల్, సీట్లపై తువాళు కప్పడం మర్చిపోవద్దు. తువాళ్లపై నీటిని చల్లడం వల్ల మరింత చల్లదనం అందుతుంది. ఈ పద్ధతులు కారు లోపల భాగం వేడెక్కకుండా చూడటానికి ఎంతో సహాయ పడతాయి.

**ఒక్కసారి ఛార్జ్‌తో 449 కిలోమీటర్లు జాలీ జాలీగా..**

బయట గాలి కారు లోపలకు వెళ్లడానికి వీలుగా, లోపలి భాగం వేడెక్క కుండా ఉండేందుకు కొద్దిగా కిటికీల తెరవడం చాలా మంచిది. దీని వల్ల లోపలి గాలి బయటకు, బయట గాలి లోపలకు వెళ్లి ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. ఇటీవల సౌరశక్తితో పనిచేసే ఫ్యాన్లు ఎక్కువగా తయారవుతున్నాయి. వాటిని కారులో ఏర్పాటు చేసుకోవడం వల్ల ప్రయోజనం కలుగుతుంది. ఇంజిన్ ఆఫ్ లో ఉన్నప్పుడు క్యాబిన్ ఉష్ణోగ్రతను సరి చేస్తాయి. ఎండలో పార్కు చేసిన సమయంలోనూ ఉపయోగపడతాయి.

# మీ అద్దెదారు, ఉద్యోగి మీకు ఇచ్చే ఆధార్ నకిలీదా? కాదా? గుర్తించడం ఎలా?

ఈ రోజుల్లో చాలా మంది నకిలీ ఆధార్ కార్డులను తయారు చేసుకుంటున్నారు. సాధారణంగా ఎవరైనా ఇంట్లో అద్దెకు దిగితే ఇంటి యజమాని ఆధార్ కార్డు జిరాక్స్‌ను అడుగుతాడు. అలాంటి సమయంలో అద్దెకు ఉండేవారు, లేదా ఉద్యోగులు నకిలీ ఆధార్‌కార్డును సమర్పించుకుంటారు. మరి వారి ఆధార్ నకిలీదా? ఒరిజినలా? తెలుసుకోవడం ఎలా? ఆధార్ కార్డు ఒక ముఖ్యమైన పత్రం. నేడు అది ప్రతి భారతీయుడి గుర్తింపుతో ముడిపడి ఉంది. ఏ పనికైనా ఆధార్ కార్డు ఖచ్చితంగా అవసరం. అటువంటి పరిస్థితిలో చాలా మంది స్కామర్లు, బయటి వ్యక్తులు నకిలీ ఆధార్ కార్డుల సహాయం తీసుకుంటున్నారు. అందువల్ల ఆధార్ కార్డును ధృవీకరించడం ముఖ్యం. ఇంటి నుండే వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా ఆధార్ కార్డును ఎలా ధృవీకరించాలో తెలుసుకుందాం.

**మొబైల్ యాప్ ద్వారా ఎలా ధృవీకరించాలి?**

**ఆధార్ కార్డును నియంత్రించే సంస్థ యాప్‌ను ప్రారంభించింది. ఈ యాప్ ద్వారా మీరు నకిలీ ఆధార్ కార్డును క్షణాల్లో తెలుసుకోవచ్చు.**

1. ముందుగా మీరు ప్లే స్టోర్ నుండి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.

2..డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత మీరు లాగిన్ అవ్వాలి.

3. లాగిన్ అయిన తర్వాత, మీరు ఇక్కడ ఇచ్చిన మై ఆధార్ విభాగానికి వెళ్లాలి.

4. ఇక్కడ మీరు ఆధార్ వివరాలు, స్థానాన్ని నమోదు చేయాలి.

5.ఆ తర్వాత ఆధార్ కార్డు నకిలీదా కాదా అని మీకు తెలుస్తుంది.




**కోడ్‌తో తనిఖీ చేయాలా?**

ఇప్పుడు కొత్త ఆధార్ కార్డులో ద్వారా కోడ్ కూడా అందించింది. ఆ వ్యక్తికి సంబంధించిన మొత్తం సమాచారం ఈ కోడ్‌లో ఉంటుంది. వీటిలో పేరు, చిరునామా, పుట్టిన తేదీ, ఫోటో మొదలైనవి ఉన్నాయి.

1. ముందుగా మీరు ప్లే స్టోర్ నుండి ఆధార్ స్కానర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.

2. దీని తర్వాత ఈ యాప్ ద్వారా ఆధార్ కార్డులో ఇచ్చిన కోడ్‌ను స్కాన్ చేయండి.

3. ఆ తర్వాత మీరు వివరాలను చూస్తారు. కానీ ఈ ఆధార్ కార్డు నకిలీదైతే, కోడ్ స్కాన్ చేసిన తర్వాత కూడా ఎటువంటి సమాచారం కనిపించదు.

ఈ విధంగా మీరు నకిలీ ఆధార్ కార్డును గుర్తించవచు

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar,Tadipatri -515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,AnantapurDistrict,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com